దశ

నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM

సోమవారం

08 09 2025

సంపుటి 1 సంచిక 130

పేజీలు : 02

UDYAM / TS-09-0148996

చరిత్రలో ఈ రోజు

1966: అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం

1951: ప్రపంచ శారీరక చికిత్స దినోత్సవం (ఫిజియోథెరపీ డే)

1879: పరిపాలనాదక్షుడు, పండితుడు మొక్కపాటి సుబ్బారాయుడు జననం

1910: తెలుగు రచయిత, సినిమా దర్శకుడు త్రిపురనేని గోపీచంద్ జననం

1926: అస్సాంకు చెందిన నేపథ్య గాయకుడు, గీత రచయిత, నటుడు, చిత్రనిర్మాత భూపేన్ హజారికా జననం

1931: ఆంధ్రప్రదేశ్ స్పీకరుగా పనిచేసిన తంగి సత్యనారాయణ జననం

1933: హిందీ సినిమా గాయని ఆశా భోస్లే జననం. (చిత్రంలో)

1936: సంగీత దర్శకుడు చక్రవర్తి జననం (మ. 2002).

1960: భారతీయ స్వాతంత్ర్య సమరయోధుడు ఫిరోజ్ గాంధీ మరణం

హైదరాబాద్‌లో వెలుగులోకి కొత్త కల్చర్

సిటీలో పెరుగుతున్న గే యాప్ కల్చర్..

యాప్స్ ద్వారా పెద్ద ఎత్తున డ్రగ్స్ విక్రయాలు..

గ్రిండర్ యాప్‌లో కోడ్ వర్డ్స్, సింబల్స్ ద్వారా విక్రయాలు ..

అనైతిక సంబంధాలు.. డ్రగ్స్ అడ్డాలుగా

డేటింగ్ యాప్స్

దశ, హైదరాబాద్: హైదరాబాద్‌లో కొత్త కల్చర్ వెలుగులోకి వచ్చింది. కొందరు యువకుల మధ్య అనైతిక సంబంధాలు స్వలింగ సంపర్కానికి దారి తీస్తున్నాయి. అయితే గే యాప్‌ల ద్వారా ఈ కల్చర్ శరవేగంగా విస్తరిస్తోంది. చెప్పాలంటే.. గే యాప్‌ల ద్వారా పరిచయాలు, పార్టీలు చేసుకుంటోన్న వైనం ఇప్పుడు చర్చనీయాంశంగా మారుతోంది. పోలీసులు దర్యాప్తులో సైతం సంచలనాలు వెలుగులోకి వచ్చాయి. పోలీసుల విచారణలో వెల్లడైన వివరాల ప్రకారం, ఈ రాకెట్‌ను నడిపిన ప్రధాన నిందితుడు ఎం. రామకాంత్ అలియాస్ కిరణ్ (44), చిలకలగూడకు చెందిన ముదవత్ ప్రసాద్ (30), ఎల్‌బీ నగర్‌కు చెందిన ఒక వాక్యూమ్ టెక్నీషియన్. వీరిద్దరూ బెంగుళూరులోని ఒక నైజీరియన్ సరఫరాదారు నుండి ఎండీఎంఏ (ఎక్స్‌టసీ)ను గ్రాముకు 4,000 నుండి 10,000 రూపాయలకు కొనుగోలు చేసి, హైదరాబాద్‌లో 7,000 నుండి 15,000 రూపాయలకు విక్రయించేవారు. ఈ డ్రగ్స్‌ను వారు గ్రిండర్ యాప్‌లో కోడ్ వర్డ్స్ లేదా సింబల్స్ ద్వారా విక్రయించేవారు. ఉదాహరణకు, డ్రగ్స్ అవసరమైతే 'రాకెట్' లేదా 'పావురం' వంటి సింబల్స్‌ను వారి ప్రొఫైల్‌లలో ఉంచేవారు. రామకాంత్, కర్నూలు స్వస్థలంగా గల వ్యక్తి, హైదరాబాద్‌కు 2000లో వచ్చాక స్వలింగ సంపర్క కార్యకలాపాలలో పాల్గొనడం ప్రారంభించాడు. మొదట ఇందిరా పార్క్, సంజీవయ్య పార్క్ వంటి ప్రజా స్థలాల్లో పరిచయాలు చేసుకున్న అతను, తర్వాత గ్రిండర్ యాప్‌కు మారాడు. అతను డ్రగ్స్‌ను సరఫరా చేయడమే కాక, స్వయంగా వినియోగించేవాడు. యువతను ఆకర్షించడానికి డ్రగ్స్‌ను ఉపయోగించేవాడు. ఈ క్రమంలో అతను హెచ్ఐవీ సోకినప్పటికీ, అసురక్షిత లైంగిక కార్యకలాపాలలో పాల్గొన్నట్లు పోలీసులు గుర్తించారు. రామకాంత్ ఫ్లాట్‌పై దాడి చేసి, 100 గ్రాముల ఎండీఎంఏ, 10 మొబైల్ ఫోన్‌లు, ఒక వెయిటింగ్ మెషీన్‌ను స్వాధీనం చేసుకున్నారు. రామకాంత్, ప్రసాద్‌ను జుడీషియల్ రిమాండ్‌కు పంపగా, వినియోగదారులకు రిహాబిలిటేషన్ కోసం నోటీసులు జారీ చేయబడ్డాయి. ఇలాంటి ఇతర రాకెట్‌లు ఉన్నాయనే అనుమానంతో దర్యాప్తు కొనసాగుతోంది.

ప్రశాంతంగా గణేశ్ నిమజ్జన శోభాయాత్ర

లక్షా 40 వేల గణేశ్ విగ్రహాల నిమజ్జనం: సీవీ ఆనంద్

దశ, హైదరాబాద్: గణేశ్ నిమజ్జన శోభాయాత్ర శనివారం ఉదయం 6.30గంటలకు ప్రారంభమైందని హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ పేర్కొన్నారు. ఇంకా 900 వినాయక విగ్రహాల నిమజ్జనం అవ్వాల్సి ఉందని చెప్పుకొచ్చారు. చిన్న గణేశ్ విగ్రహాలను కలుపుకొని ఈరోజు 25 వేల విగ్రహాలు నిమజ్జనం అవ్వాలని తెలిపారు. 40 గంటల పాటు నిమజ్జన శోభాయాత్ర జరిగిందని వివరించారు. 6,300 విగ్రహాలు నిన్నటి వరకు నిమజ్జనం అయ్యాయని తెలిపారు. ఇవి కాకుండా లక్ష 20 వేల విగ్రహాలు హైదరాబాద్‌లోని బేబీ పాండ్స్, ఇతర చెరువుల్లో నిమజ్జనం అయ్యాయని పేర్కొన్నారు . హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో మొత్తం లక్షా 40 వేల గణనాథుల విగ్రహాలు నిమజ్జనం అయినట్లు జీహెచ్ఎంసీ చెబుతోందని అన్నారు.

స్థానిక పోరులో అనాజ్‌పూర్ "రైతులందరూ" పోటీ

సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య

దశ, అబ్దుల్లాపూర్‌మెట్: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలోపు అనాజ్‌పూర్ రైతుల సమస్యలను పరిష్కరించాలని.. లేకపోతే రైతులందరూ స్థానిక పోరులో పోటీ ఉంటారని సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య అన్నారు. అనాజ్‌పూర్ గ్రామంలో సీలింగ్ రైతులు గత వారం రోజుల నుంచి గ్రామపంచాయతీ దగ్గర రిలే నిరాహార దీక్షలు చేస్తున్నశిబిరాన్ని స్థానిక సీపీఎం నాయకులతో కలిసి సందర్శించి దీక్షలకు విరమింపజేశారు. ఈ సందర్భంగా పగడాల యాదయ్య మాట్లాడుతూ.. రైతులకు పట్టా పాసుబుక్కులు ఇచ్చేంతరకు పలు విధాల నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. గత ఆరు నెలల నుంచి వివిధ ఆందోళన పోరాటాలు నిర్వహిస్తున్నా.. గ్రామంలో ఉన్న ఏ ఒక్క లీడర్ కూడా మద్దతు తెలుపకపోవడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలోపు సీలింగ్ రైతుల సమస్యలను పరిష్కరించకపోతే.. రైతులందరూ పోటీలో ఉంటారని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు అనుకూలంగా ఉండి... ఆన్‌లైన్ చేసి.. పట్టా పాసుబుక్కులిచ్చి.. రైతు భరోసా, రైతు బీమా వంటి సౌకర్యాలను కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం అబ్దుల్లాపూర్‌మెట్ మండల కార్యదర్శి ఏర్పుల నర్సింహా, రైతులు బిక్షపతి, కావాలి రాములు, అరకలి మహేష్, ఇంజమూర్ రవి, అనకాపల్లి మహేష్, శ్రీను, కావలి మల్లేష్, బాటని బాలరాజ్, సీపీఎం మండల నాయకులు వర్కల ముత్యాలు, కావలి జంగయ్య, పరకాల ముత్యాలు, గురుజని యాదయ్య, బాటని జంగయ్య, ఉప్పుల వెంకటేష్, ఎస్ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

తల్లికి ఆక్సిడెంట్ అని బాలికపై లైంగిక దాడికి యత్నం

100 ఫోన్ చేయడంతో పోలీసులను చూసి పరారైన యువకులు

దశ, ఇబ్రహీం పట్నం: తల్లికి ఆక్సిడెంట్ అని ఓ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన ఘటన యాచారం మండలం నందివనపర్తిలో చోటు చేసుకుంది. దళిత మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడగా బాలిక 100 నెంబర్ కు ఫోన్ చేయడంతో ఈ దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో వినాయక నిమజ్జనం చేస్తుండగా.. అక్కడికి వెళ్లిన మైనర్ బాలికను అదే గ్రామానికి చెందిన గడలా క్రాంతి కుమార్, (27) బాషా మోని క్రాంతి, (24) మీ తల్లికి యాక్సిడెంట్ అయ్యిందని తెలిపారు. అక్కడికి తీసుకెళ్తామంటూ ద్విచక్ర వాహనంపై ఎక్కించుకొని నందివనపర్తి, తాటిపర్తి, గ్రామాల మధ్యన హనుమాన్ దేవాలయం వెనకాల ఉన్న ఓ గెస్ట్ హౌస్ కి తీసుకువెళ్లి బాలికపై గడలా క్రాంతి కుమార్, (27) లైంగిక దాడికి పాల్పడ్డాడు అనంతరం బాషా మోని క్రాంతి, (24) బెదిరించి అత్యాచారయత్నానికి ప్రయత్నించడంతో బాలిక తన వద్ద ఉన్న ఫోన్ తో 100 నెంబర్ కు డైల్ చేసింది. దీంతో వెంటనే పోలీసులు రావడంతో అక్కడి నుంచి ఇద్దరు పరారయ్యారు. మైనర్ బాలిక తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ఇద్దరు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బాలికను చికిత్స కోసం హైదరాబాదులోని ఏరియా ఆసుపత్రికి తరలించారు.

కవిత లిక్కర్ రాణిగా జిల్లాకు చెడ్డపేరు తెచ్చారు

మహేష్ కుమార్ గౌడ్

దశ, కామారెడ్డి: జిల్లా కోడలు మాజీ ఎమ్మెల్సీ కవిత లిక్కర్ రాణిగా జిల్లాకు చెడ్డపేరు తెచ్చారని ఎద్దేవా చేశారు. పదేళ్లుగా బీఆర్ఎస్ నాయకులు రాష్ట్రాన్ని దోచుకున్నారని ఆరోపించారు. సాక్షాత్తూ కవిత ఈ దోపిడీని బయట పెట్టారని గుర్తు చేశారు. వాటాల్లో తేడాలు రావడంతో కవిత పార్టీ నుంచి బయట పడ్డారని విమర్శించారు. కవిత తాము చేసిన దోపిడీని ఒప్పుకున్నారన్నారు. ఈ విషయం ఐదేళ్ల క్రితం చెప్పి ఉంటే సన్మానం చేసే వాళ్లమని పేర్కొన్నారు. కవిత విషయం కూడా కేసీఆర్ ఆడిస్తున్న నాటకం కావచ్చని అనుమానం వ్యక్తం చేశారు. కల్వకుంట్ల కుటుంబం అంతా దొంగలే.. అని విమర్శించారు. కేసీఆర్ మళ్లీ పిలిస్తే కవిత వెళ్లదా..? అని ప్రశ్నించారు. రాష్ట్ర రాజకీయ ముఖ చిత్రంలో బీఆర్ఎస్ పార్టీ ఉండదని రెండేళ్ల కిందట చెప్పానని మహేష్ కుమార్ గౌడ్ గుర్తు చేసుకున్నారు.. జిల్లా కేంద్రంలో ఆదివారం ఐదుగురు మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, రాష్ట్రప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ పర్యటించారు. ఈ నెల 15న కామారెడ్డిలో బీసీ రిజర్వేషన్ కృతజ్ఞత బహిరంగ సభ ఏర్పాట్లను మంత్రులు పరిశీలించారు. ఈ మేరకు ఇందిరాగాంధీ స్టేడియం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానాలను సందర్శించారు. బీసీ డిక్లరేషన్ సభకు ఇందిరా గాంధీ స్టేడియం స్థలం సరిపోదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రత్యామ్నాయంగా డిగ్రీ కళాశాల మైదానం పరిశీలించినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి సభా స్థలాన్ని ఫైనల్ చేయనున్నట్లు స్పష్టం చేశారు. తాము ప్రకటించిన బీసీ బిల్లుకు(చట్టంగా చేయాలనుకుంటున్న) చట్టబద్ధత చేయించండని బీజేపీ కేంద్ర మంత్రులను మహేష్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. బీజేపీ నాయకుల బాగోతం బయటపెట్టడానికే కామారెడ్డిలో భారీ సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కేంద్రంపై శంఖారావం పూరించడానికి.. 15న సమరానికి సిద్ధం కావాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ ఆరా తీసే స్థాయిలో సభ జరగాలని సూచించారు.

అంకిత భావంతో లక్ష్యాలను సాధిద్దాం: ఎంపీ కడియం కావ్య

తెలంగాణ స్టేట్ ప్రైవేట్ టీచర్స్ యూనియన్ గురు శ్రేష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య

దశ, వరంగల్: అంకిత భావం కలిగిన వ్యక్తులు తమ లక్ష్యాలను సాధించడానికి దృఢ సంకల్పంతో, ఏకాగ్రతతో పనిచేస్తారని , వారు తమ లక్ష్యాన్ని సాధించడానికి అవసరమైన పనులను శ్రద్ధగా చేస్తారని వరంగల్ ఎంపీ కడియం కావ్య, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య లు అన్నారు. ఆదివారం తెలంగాణ స్టేట్ ప్రైవేట్ టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురు శ్రేష్ఠ కార్యక్రమం లో ముఖ్య అతిథిలు గా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అవసరమైతే అంకిత భావం కలిగిన వ్యక్తులు కొత్త మార్గాలను సృష్టించుకుంటారని, ఈ వ్యక్తులు తమ లక్ష్యానికి అంకితమై, దానినే తమలో భాగం చేసుకుంటారు, దాని ఫలితంగా గొప్ప విజయాలు సాధిస్తారన్నారు. మనిషి జీవితంలో రాత్రింబగళ్లు శ్రమిస్తున్నప్పటికీ, అనుకున్న విజయాన్ని కొన్ని సందర్భాల్లో అందుకోలేకపోతాడు. అలాంటి సమయంలో మనసు బలహీనపడుతుంది, ఆత్మవిశ్వాసం తగ్గిపోతుందని, కానీ కేవలం శ్రమించడం మాత్రమే సరిపోదని ఆచార్య చాణక్యుడు స్పష్టంగా పేర్కొన్నాడన్నారు. ఈ సందర్భంగా ప్రైవేట్ టీచర్స్ తెలిపిన పలు సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకు వెళ్తామని అన్నారు.

కమ్యునిస్టులతోనే భూపంపిణీ: తమ్మినేని

దశ, ఎల్బీనగర్: దేశంలో పేదలకు భూపంపిణీ చేసింది కమ్యూనిస్టులని, బీజేపీతో ప్రజాస్వామ్యం ప్రమాదం ఉందని, ప్రజలందరూ మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడి దేశాన్ని కాపాడాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఎంఆర్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆదివారం వీర తెలంగాణ సాయుధ పోరాటాలు వక్రీకరణాలు అనే సదస్సు నిర్వహించారు. సదస్సుకు సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. 1946లో దొడ్డి కొమరయ్య సాయుధ తెలంగాణ పోరాటంలో తొలి అమరుడు అయ్యారని గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు పేదలకు 10,000 ఎకరాల భూములు పంచి పెట్టారని, ఆ పోరాటంలో 4,000 మంది కమ్యూనిస్టులు మరణించారని తెలిపారు. సాయుధ తెలంగాణ పోరాటాన్ని హిందూ, ముస్లిం పోరాటంగా బీజేపీ వక్రీకరించడం సిగ్గుచేన్నారు. బీహార్ లో 65 లక్షల ఓటర్ల పేర్లు తొలగించారని ఆరోపించారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, బీజేపీ ఆటలు సాగకుండా ప్రతి ఒక్కరూ ఓటు రూపంలో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సదస్సులో బీజేపీకి వ్యతిరేకంగా ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్రమోహన్, జిల్లా కమిటీ సభ్యులు కీసర నర్సిరెడ్డి, ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య, సరూర్ నగర్ సర్కిల్ కార్యదర్శి సీహెచ్ వెంకన్న, నాయకులు వీరయ్య, శ్రీనివాస్, యాదిరెడ్డి, మల్లేశం, కృష్ణయ్య, గణేష్, సంధ్య, రామస్వామి, భాస్కర్, అనిల్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

దశ
నిజం.. నిర్భయంగా..

ప్రజలు గర్వించదగ్గ నాయకుడు రావి నారాయణ రెడ్డి

❖ సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

దశ సూర్యాపేట ప్రతినిధి : ప్రజలు గర్వించదగ్గ నాయకుడు రావి నారాయణ రెడ్డి అని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధులు రావి నారాయణరెడ్డి 34 వర్ధంతి సందర్భంగా ధర్మ బిక్షంభవన్ లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఎన్నిక అయ్యి అనేక కమిటీలలో చైర్మన్ గా బాధ్యతలు నిర్వహించి ప్రజానుకూల విధానాలను రూపకల్పన చేశాడని, ప్రతిపక్ష నాయకుడిగా తన బాధ్యతను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అట్టహాసంగా గణేష్ ఉత్సవాలు

❖ జీవీఆర్ కాలనీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ముగింపు సంబురాలు

❖ రూ. 1.77,000లతో లడ్డు సొంతం చేసుకున్న శ్రీనివాస్

దశ, అబ్దుల్లాపూర్మెట్: గణేష్ నవరాత్రి ఉత్సవాలు అట్టహాసంగా ముగిశాయి. జీవీఆర్ కాలనీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక నిమజ్జన కార్యక్రమం సంబురాలు అంబన్ని అంటాయి. చిన్న.. పెద్ద బేదాలు లేకుండా భక్తి శ్రద్ధలతో వినాయక నవరాత్రుల పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. చిన్నారుల ఆట, పాటలు, డ్యాన్స్ ప్రదర్శనలతో ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి. చివరి రోజు వినాయక లడ్డు వేలం పాట ప్రతి ఒక్కరి దృష్టిని ఆకర్షించింది. హోరాహోరీగా సాగిన ఈ వేలం పాటలో చివరికి ఇదే కాలనీ చెందిన చింతకుంట్ల సుజాత శ్రీనివాస్ రూ. 1,77,000 లడ్డును సొంతం చేసుకున్నాడు. ఈ కార్యక్రమంలో పూజారి కృష్ణమూర్తి, ఎం. శ్రీనివాస్ గౌడ్, కిరణ్, కార్తీక్ రంగ, ఆర్ఈ వేణుగోపాల్, రామానుజం, నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

మారుతీనగర్ కాలనీలో 54 వేలకు లడ్డు దక్కించుకున్న భాస్కరాచారి విజయలక్ష్మి దంపతులు

తట్టి అన్నారం మారుతీనగర్ కాలనీలో గణేష్ లడ్డు వేలం పాటలో 54000/ రూపాయలకు లడ్డును భాస్కరాచారి విజయలక్ష్మి దంపతులు దక్కించుకున్నారు. కార్యక్రమం లో కాలనీ సభ్యులు సుధాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మధుసూదన్ రావు, రమణ జయప్రకాశ్, శ్రీనివాస్ రెడ్డి, రాజేష్ ఫణి తదితరులు పాల్గొన్నారు.

శిల్పి కాలనీ లో గణపతి పూజలు

గణేష్ నవరాత్రి ఉత్సవాలు పెద్ద అంబర్ పేట లోని శిల్పి కాలనీ లో అట్టహాసంగా ముగిశాయి. చిన్న.. పెద్ద బేదాలు లేకుండా భక్తి శ్రద్ధలతో వినాయక నవరాత్రుల పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి... మరొకరికి గాయాలు

❖ అతి వేగంగా డివైడర్ ఢీకొట్టిన పల్సర్ బైక్

❖ బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన

దశ, బాలాపూర్ : పల్సర్ బైక్ అతివేగంగా నడిపి డివైడర్ను ఢీకొట్టిన ఘటనలో ఒకరు అక్కడిక్కడే మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడిన ఘటన బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం ఉదయం జరిగింది. పాతబస్తీ యాకుత్పురా రామచంద్రనగర్ కు చెందిన సయ్యద్ జాకీ (20) చాంద్రాయణగుట్టలోని ఆక్సీజన్ ఆసుపత్రిలో విధులు నిర్వహించేవాడు. ఆదివారం ఉదయం 6.50గంటల ప్రాంతంలో పనులు ముగించుకున్న సయ్యద్ జాకీ తన కజిన్ బ్రదర్ ఒబేదుల్లాఖాన్ (19) తో కలిసి పల్సర్ బైక్పై షాహిన్ నగర్ నుంచి బార్కాస్ కు వేగంగా వెళ్తున్నాడు. మార్గ మధ్యలో ఉస్మానియా హోటల్ వద్ద అతి వేగానికి పల్సర్ బైక్ స్కిడ్ అయి డివైడర్ను ఢీకొట్టింది. ఈఘటనలో తీవ్ర గాయాలైన సయ్యద్ జాకీ అక్కడిక్కడే మృతిచెందాడు. వెనుకాల కూర్చున్న ఒబేదుల్లాఖాన్ కు గాయాలవ్వడంతో చికిత్స నిమిత్తం ఓవైసీ ఆసుపత్రికి తరలించారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న బాలాపూర్ పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. సయ్యద్ జాకీ మృతదేహాన్నిపోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ కేసును బాలాపూర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రావి నారాయణరెడ్డి జీవితాన్నిస్ఫూర్తిగా తీసుకోవాలి

❖ సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్రచారి

దశ, అబ్దుల్లాపూర్మెట్ : బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరగని పోరాటం చేసిన తెలంగాణ సాయుధపోరాట యోధుడు, మాజీ నల్గొండ పార్లమెంట్ సభ్యులు రావి నారాయణరెడ్డి జీవితాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్రచారి అన్నారు. ఆదివారం పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధి రావినారాయణరెడ్డి కాలనీ ఫేస్-2లో రావినారాయణరెడ్డి 34వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవీంద్ర చారి మాట్లాడుతూ.. తెలంగాణ రాచరిక వ్యవస్థను భూస్థాపితం చేయడంలో రావి నారాయణరెడ్డి కీలక పాత్ర పోషించారన్నారు. సాయుధ పోరాట యోధులతోనే సెప్టెంబరు 17న తెలంగాణకు స్వాతంత్ర్యం సిద్ధించిదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, అబ్దుల్లాపూర్మెట్ మండల కార్యదర్శి అజ్మీర హరి సింగ్ నాయక్, నాయకులు కేతరాజు నరసింహ, కాటి అరుణ, వట్టి నవనీత, వేషాల నరసింహ, పొన్నాల యాదగిరి, సైదులు, పేరాల గోపి, సుధాకర్, గడ్డం నరసింహ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు టీయూడబ్ల్యూజేయు అండగా ఉంటుంది

❖ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు

దశ సూర్యాపేట ప్రతినిధి : జర్నలిస్టులకు టీయూడబ్ల్యూజే ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ అండగా ఉంటుందని యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం సూర్యాపేటలో టీయూడబ్ల్యూజే ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలోని జర్నలిస్టుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

తెలంగాణ వ్యాప్తంగా జర్నలిస్టులకు ప్రభుత్వం ఇండ్లు, ఇండ్ల స్థలాలు మంజూరు చేయనున్నదని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో తెలంగాణలో జర్నలిస్టుల కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వనినట్లు తెలిపారు. త్వరలోనే నూతన అక్రిడేషన్లు మంజూరితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం ఈ నెల మూడో తారీఖున మరణించిన యూనియన్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ బంటు కృష్ణ మాతృమూర్తి బంటు బుచ్చమ్మ చిత్రపటానికి పూలమలవేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వరరావు, జిల్లా యూనియన్ ప్రతినిధులు, దుబ్బాక మల్లారెడ్డి, మర్రెడ్డి, రెబ్బ విజయ్ కుమార్, బత్తుల మల్లికార్జున్, రషీద్, ధనియాకుల వెంకటేశ్వర్లు,, భూపతి రాములు గౌడ్, గన్నోజు జనార్ధన చారి, కొడ్ల కృష్ణయ్య, శ్యాం కుమార్, సతీష్, నాగరాజు, పాష, తండు వెంకన్న, రాజు, జహీర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

అండర్-17 జాతీయ క్రికెట్ జట్టులో సాయి ప్రీతం రెడ్డి

❖ అభినందించి సన్మానించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ..

❖ నోయిడాలో ఆడేందుకు వెళ్లిన సాయి ప్రీతం ..



దశ, పెద్ద అంబర్పేట: అండర్ 17 జాతీయ క్రికెట్ జట్టుకు పెద్ద అంబర్పేట మున్సిపాలిటీ చెందిన కంచర్ల సాయి ప్రీతం రెడ్డి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఈ నెల 15 నుంచి నోయిడా లో జరిగే క్రికెట్లో పాల్గొనేందుకు సాయి ప్రీతం రెడ్డి సిద్ధమయ్యారు. ఈసందర్భంగా ఆదివారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రంగారెడ్డి సాయి ప్రీతం ను శాలువాతో సన్మానించారు. రానున్న రోజుల్లో సాయి ప్రీతం కు మంచి భవిష్యత్తు ఉందని, నోయిడాలో జాతీయ క్రికెట్లో విజయం సాధించి జిల్లాకు, రాష్ట్రానికి పేరు తీసుకురావాలని అన్నారు . కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉన్న కంచర్ల సత్యనారాయణ రెడ్డి (చింటూ) కుమారుడైన సాయి ప్రీతం తనదైన రీతిలో విజయం సాధించి తిరిగి రావాలని ఆయన ఆకాంక్షించారు.

అనాథ విద్యార్థి గృహం అధ్యక్షుడు మార్గం రాజేశ్ కు 'స్ఫూర్తి' పురస్కారం

దశ, ఎల్బీనగర్ : ఎల్బీనగర్ లోని అనాథ విద్యార్థి గృహం అధ్యక్షుడు మార్గం రాజేశ్ స్ఫూర్తి పురస్కారం అందుకున్నారు. తెలంగాణలోని భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో కోఠిలోని యంగ్ మెన్స్ ఇంప్రూవ్మెంట్ లైబ్రరీలో ప్రాంతీయ గురువందన చాత్ర అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో సాహిత్యం, కళలు, విద్యా, సామాజిక సేవాతోపాటు వివిధ రంగాల్లో కృషి చేసిన ప్రముఖులను సన్మానించారు. ఈ కార్యక్రమానికి కేశవ్ మెమోరియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ అన్నదానం సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎల్బీనగర్ లోని అనాథ విద్యార్థి గృహ విద్యార్థులకు 33 సంవత్సరాల నుంచి సేవలు అందిస్తున్న గృహం అధ్యక్షుడు మార్గం రాజేశ్ ను "స్ఫూర్తి పురస్కారం 2025" అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా సభాధ్యక్షుడు జీవీసీఏ కన్వీనర్ చౌదూరి నర్సింహారావు మాట్లాడుతూ... ఎల్బీనగర్ లోని అనాథ విద్యార్థి గృహాన్ని ప్రత్యక్షంగా చూశామని, రెండు తెలుగు రాష్ట్రాల అనాథ విద్యార్థులకు మార్గం రాజేశ్ అందిస్తున్న సేవలు అమోఘమన్నారు. తండ్రిగా, అన్నగా అన్ని బాధ్యతలను తన భుజాన వేసుకుని అనాథ విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించి, వారి అభివృద్ధికి నిస్వార్థంగా, స్వచ్ఛందంగా సేవలు చేస్తున్న మార్గం రాజేశ్ ను స్ఫూర్తి పురస్కారానికి ఎంపిక చేశామని ప్రకటించారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత అధ్యక్షుడు నాగ శేఖర్ గుప్తా, కార్యదర్శి శివరామకృష్ణ, సంస్కార్ వేదిక కన్వీనర్ నర్సింహాచార్యులు, భారత్ వికాస్ పరిషత్ దక్షిణ భారత అధ్యక్షుడు ప్రసాద్, ఎల్బీనగర్ కార్యదర్శి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నాగవెల్లి ప్రభాకర్ సేవలు అభినందనీయం

❖ పదవీవిరమణ సభలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి

దశ సూర్యాపేట ప్రతినిధి : 42 వసంతాల సుదీర్ఘ ఉపాధ్యాయ ఉద్యోగ ప్రస్థానంతో నాగవెల్లి ప్రభాకర్ వేలాదిమంది విద్యార్థులలో జ్ఞాన జ్యోతులు వెలిగించడమే కాకుండా సమాజానికి ఆధ్యాత్మిక, ధార్మిక ధర్మ పరిరక్షణ సేవ లు అందించే దిశగా విశేష కృషి చేశారని ముఖ్య అతిథి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి అభినందించారు. ఆదివారం ఉదయం స్థానిక ఫంక్షన్ హాల్ లో శ్రీ రామకృష్ణ విద్యా మందిర్ సూర్యాపేట ప్రధానోపాధ్యాయులు నాగవెల్లి ప్రభాకర్ ఉద్యోగ విరమణ అభినందన సభలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు పర్వతం సంధ్యారాణి సభాధ్యక్షులు గా అభినందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో హాజరైన అతిథులు తపస్ రాష్ట్ర అధ్యక్షులు కే హనుమంతరావు, గార్లపాటి వెంకటయ్య, తెలకలపల్లి పెంటయ్య, రామడుగు రాంబాబు, పెద్దిరెడ్డి గణేష్, సుధాకర్ పివిసి అధినేత మీలా మహదేవ్, ఎన్ సిహెచ్ వేణుగోపాలచార్యులు, మండల విద్యాధికారి శేష గాని శ్రీనివాస్ గౌడ్, విశ్రాంత జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు కొల్లు మధుసూదన్ రావు, తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యామ రమేష్, విశ్రాంత రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు గుండా రమేష్ , నాగవెల్లి బ్రహ్మయ్య తదితరులు మాట్లాడుతూ సన్మానితులు నాగవెల్లి ప్రభాకర్ విద్యార్థులకు సమగ్ర మనవికాసానికై అహర్నిశలు పాటుపడి వారి జీవితానికి బంగారు బాటను వేసిన ఆదర్శ ఉపాధ్యాయుడని అభినందించారు.

ఈ కార్యక్రమానికి ముందు సరస్వతి మాత చిత్రపటానికి జ్యోతిప్రజలను కార్యక్రమం నిర్వహించి ప్రభాకర్ గారిని ఘన సన్మానం భావించారు ముందుగా ప్రదర్శించిన చిన్నారుల స్వాగత నృత్య ప్రదర్శన ఆహుతులను అలరించింది.

ట్రాక్టర్ మెకానిక్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

దశ సూర్యాపేట ప్రతినిధి : సూర్యాపేట పట్టణ ట్రాక్టర్ మెకానిక్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం అంజనాపురి కాలనీ సమీపంలో ఆదిత్య ట్రాక్టర్ గ్యారేజ్ లో ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షునిగా రాందేని ఆదినారాయణ, ఉపాధ్యక్షులుగా కుంచారపు నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పల్సు మహేష్, కోశాధికారిగా వాసంశెట్టి అనిల్ కుమార్, గౌరవ సలహాదారులుగా అనుములపుల్లయ్యచారి, సుంకు కృష్ణ, షేక్ ఖాజా మియా, భూక్య శంకర్, సహాయ కార్యదర్శిగా నిమ్మనగోటి లక్ష్మణ్, ఆర్గనైజర్స్ బండారు చంద్రారెడ్డి, సోమ గాని లక్ష్మయ్య, గరిగంటి లక్ష్మణ్, గొడుగు మహేందర్, వీరందరినీ నూతన కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులందరినీ బంధనాదం రాజు, పరుచూరి చక్రవర్తి ఘనంగా సన్మానించారు. ఈ కమిటీ ఎన్నికైన సందర్భంగా కమిటీ సభ్యులు అందరూ కలిసి ఇటీవల ప్రమాదానికి గురైన ట్రాక్టర్ మెకానిక్ ఆకుల రవికి 25000, విధి నిర్వహణలో ట్రాక్టర్ ఎలక్ట్రిషన్ గా పని చేస్తూ గాయపడిన బాబుకు 25000, ఇద్దరికీ మొత్తం 50000 అధ్యక్షులు రాందేని ఆదినారాయణ చేతుల మీదుగా అందించారు.